నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

ఆదివారం 12 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 12, 2023 | NIRMAL | పేజీలు : 8 PAGES


## నేడే దీపావళి

- వేడుకలకు సిద్ధమైన ప్రజలు
- ఇంటింటా పండుగ సందడి
- లక్ష్మీపూజలు, కేదారీశ్వర వ్రతాలకు ఏర్పాట్లు

-2లో..



## 10 నియోజకవర్గాలు.. 208 నామినేషన్లు

- 79 మంది ఇండిపెండెంట్లు
- 15న ఉపసంహరణ తర్వాత అభ్యర్థులపై స్పష్టత

-2లో..



# చరిత్రాత్మకం రైతుబంధు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అందిన రైతుబంధు డబ్బులు

| ఆదిలాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | మొత్తం |
|---|---|---|---|---|
| 2750.84 కోట్లు | 2180.30 కోట్లు | 1629.65 కోట్లు | 1788.24 కోట్లు | 8,349.03 కోట్లు |

మధ్య పేజీలో

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పదకొండు విడుతలుగా అందజేత
- దుబారా అన్న కాంగ్రెస్‌కు ఓటు వేయమంటున్న అన్నదాతలు
- రూ.16 వేలు చేసే కేసీఆర్ పార్టీకి ముక్తకంఠంతో మద్దతు

## 6,23,334 మంది రైతులకు రూ.8,349.03 కోట్లు

**రైతుబంధు.. రైతుబంధు.. రైతుబంధు..** ఏ నోట విన్నా ఇదే మాట. ఏ నలుగురు కూడళ్లు, హోటళ్ల వద్ద కలిసినా ఇదే చర్చ. సీఎం కేసీఆర్ ప్రతి బహిరంగ సభలో పెట్టుబడి సాయం గురించి విపులంగా వివరించడం, ప్రయోజనాలను తెలుపడం, అంతకు ముందు రైతన్న పెట్టుబడికి ఏవిధంగా ఇబ్బంది పడ్డాడో.. రైతుబంధు ఇచ్చినప్పటి నుంచి సంతోషంగా సాగు చేసుకుంటున్నాడో కూలంకషంగా వివరిస్తుండడంతో చర్చ మొదలైంది. కేసీఆర్ సారు చెప్పింది నిజమేనని, డబ్బులు ఇవ్వకపోతే పెట్టుబడికి కష్టమయ్యేదని రైతన్నలు పేర్కొంటున్నారు. అప్పో సప్పో చేసి సాగు చేస్తే పంట చేతికొచ్చాక సేటుకో, వడ్డీ వ్యాపారికో ఆ పంటను అమ్ముకోక తప్పేది కాదని, తీసుకున్న అప్పుకు వడ్డీ కలిపితే 'అల్లికి అల్లి సున్నాకు సున్నా' అయ్యేదని చర్చించుకుంటున్నారు. రైతుబంధు ఇచ్చినప్పటి నుంచి బాధలు తప్పాయని, ఇప్పటికీ పదకొండు సార్లు ఇచ్చారని గుర్తు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ మళ్లీ రూ.16 వేలు ఇస్తాడని, మాట తప్పడని పేర్కొంటున్నారు. కాగా.. ఇప్పటి వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6,23,334 మంది రైతులకు రూ.8,349.03 కోట్లు అందించింది.

**- మంచిర్యాల ప్రతినిధి/ ఆదిలాబాద్, నవంబర్ 11(నమస్తే తెలంగాణ)**

# ప్రజల మనిషిగా గుర్తింపు పొందా..

## 40 ఏండ్లుగా వారి సేవలోనే ఉన్నా..

**ఆదిలాబాద్ నియోజకవర్గంలో** 40 ఏండ్లుగా ప్రజాసేవలో ఉన్నానని, ప్రజల మనిషిగానే గుర్తింపు పొందానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంత్రిగా, ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. తన హయాంలోనే వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా, ఉపాధి, ఇతర రంగాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఇప్పటికే నాలుగు సార్లు గెలిచానని, మరోసారి తనను అక్కున చేర్చుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులెత్తిస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈమేరకు శనివారం 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.

**- ఆదిలాబాద్, నవంబరు 11 ( నమస్తే తెలంగాణ)**

మధ్య పేజీలో

- నాలుగోసారి కూడా ఆశీర్వదిస్తారనే నమ్మకం ఉంది
- పదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా
- రూ.5 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేశా..
- ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదు..
- 'నమస్తే' ఇంటర్వ్యూలో ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామన్న

